www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

భారతీయ కళల వారసత్వాన్ని కొనసాగిద్దాం



3 లో..

ఎల్‌నినో ముప్పు - వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయండి



3 లో..

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 284, గురువారం 12-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

ఇంటర్‌కు స్వస్తి..

పాఠశాలల్లోనే 12వ తరగతి!

హైదరాబాద్, నవంబర్ 11 :

రాష్ట్రంలో విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా సమూల విద్యా సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నర్సరీ నుంచి విశ్వవిద్యాలయం వరకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ దిశగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి వరకు ఒకే విద్యా విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

విద్యాశాఖపై మంగళవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులు, పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.కొత్త విద్యా విధానంలో నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు ప్రాథమిక విద్య, ఐదు నుంచి ఎనిమిదో తరగతి వరకు మాధ్యమిక విద్య, తొమ్మిది నుంచి పన్నెండో తరగతి వరకు సీనియర్ మాధ్యమిక విద్య కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు. పన్నెండో తరగతి పూర్తయ్యే నాటికి విద్యార్థులకు భాషా నైపుణ్యాలు, సమాచార పరిజ్ఞానంపై పూర్తి పట్టు ఉండేలా బోధన అందించాలని అన్నారు. ఆ తర్వాత విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా నచ్చిన రంగాన్ని ఎంచుకుని అందులో నిపుణులుగా ఎదిగేలా అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.

అద్దె భవనాల్లో సంక్షేమ వసతి గృహాలు ఉండకూడదు

రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అవసరమైన చోట సొంత భవనాలను నిర్మించి, విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సంస్కరణలు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి వరకు ఒకే విద్యా విధానం

పదో తరగతి తర్వాత చదువు మానేస్తున్న విద్యార్థుల సంఖ్య తగ్గించడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి



చదువు మధ్యలోనే ఆగిపోకూడదు

పదో తరగతి పూర్తయిన తర్వాత చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. వారిలో ఎక్కువ మంది బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులే ఉంటున్నారని తెలిపారు. పన్నెండో తరగతి వరకు విద్య కొనసాగించే అవకాశం ఉన్న కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువు మానేసే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోందని వివరించారు.దేశంలోని 18 రాష్ట్రాల్లో ఇప్పటికే పన్నెండో తరగతి వరకు ఒకే విద్యా విధానం అమలవుతోందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తెలంగాణలోనూ ఈ నిర్ణయం తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మార్పుల వల్ల జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ భద్రత, పదవీ విరమణ ప్రయోజనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించేలా

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- **ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ ప్రభుత్వ పాఠశాల..**
- **27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం**
- **దేశంలోనే ఆదర్శంగా యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు**
- **కాజీపేటలో తెలంగాణ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన**
- **ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హనుమకొండ,నవంబర్11 :

తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి, ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడంతో పాటు భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకు ఒకేసారి ఉదయం అల్పాహారం అందించడం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనూ ప్రత్యేకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనకు అన్ని అనుమతులు.. త్వరలోనే టెండర్లు

- **తొలి విడతలో 21 కిలోమీటర్ల మేర నది పునరుజ్జీవనం**
- **1,372 చెరువుల్లో సగానికి పైగా కనుమరుగు..**
- **ఆక్రమణలపై వెనక్కి తగ్గేది లేదు**
- **తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, నవంబర్ 11 : హైదరాబాద్ నగర భవిష్యత్తుతో పాటు రాబోయే తరాల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అత్యంత కీలకమైన మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుకు సంబంధించి అన్ని అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. త్వరలోనే ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 55 కిలోమీటర్ల మేర

మిగతా 2 లో..



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు

- **తెలంగాణలో తొలి స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్‌కు గౌరవం**
- **అధికారులకు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 11 : స్వచ్ఛ సర్వేక్షణ్ 202526లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తెలంగాణ రాష్ట్రంలో తొలి స్వచ్ఛ నగరంగా గుర్తింపు పొందడం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పురస్కారాన్ని అందుకున్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వాములైన సిబ్బందికి అభినందనలు తెలిపారు. నగరాన్ని

మిగతా 2 లో..

రైతుల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం: కేటీఆర్

- **నిర్మల్ రైతు గర్జన సభలో ప్రభుత్వంపై విమర్శలు**
- **వ్యవసాయ కూలీలకు రూ.36 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్**
- **రైతుబంధు, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరిన కేటీఆర్**

2 లో..



త్వరలోనే మూసీ రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభం

- **నైట్ ఎకానమీతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు**
- **హైదరాబాద్ పూర్వ వైభవాన్ని పునరుద్ధరిస్తాం..**
- **దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించేలా మూసీ అభివృద్ధి: రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 11 :

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ పరిసర ప్రాంతాలను అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్దడంతో పాటు, అక్కడ రాత్రివేళల్లోనూ ఆర్థిక కార్యకలాపాలు కొనసాగించేలా నైట్ ఎకానమీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మూసీ అభివృద్ధి, విద్య, ఉపాధి, మైనారిటీల సంక్షేమం తదితర అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ నగరానికి ఘనమైన చరిత్ర, ప్రత్యేకమైన వైభవం ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. నగరంలోని పాత ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు గత వైభవాన్ని తిరిగి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. హైదరాబాద్‌ది కేవలం ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా మూసీ రివర్ ఫ్రంట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రివర్ ఫ్రంట్ పరిసరాల్లో రాత్రివేళ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడం ద్వారా స్థానిక



వ్యాపారాలకు ఊతం లభిస్తుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. ఈ అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక పురోగతికి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

విద్యకు పునాదులు వేసిన మౌలానా ఆజాద్

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా

మిగతా 8 లో..

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Follow : @bhadradrinews
గురువారం
12 । నవంబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

మూసీ ప్రక్షాళనకు అన్ని అనుమతులు.. త్వరలోనే టెండర్లు



(మొదటి పేజీ తరువాయి)

విస్తరించి ఉన్న మూసీ నదిలో తొలి విడతగా 21 కిలోమీటర్ల మేర పునరుజ్జీవన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మూసీ ప్రక్షాళన అనేది కేవలం నది సుందరీకరణ కార్యక్రమం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన బృహత్తర కార్యక్రమమని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ప్రాంతంలో అత్యాధునిక సౌకర్యాలతో పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును బుధవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రజాపద్దుల సంఘం చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షత వహించారు. సినీనటుడు అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నగరంలోని చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి చేసి, వాటి పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

భవిష్యత్ తరాల ప్రయోజనమే నా సంకల్పం

మూసీ నదిని ప్రక్షాళన చేయాలన్న నిర్ణయం వెనుక ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తనకు ఎవరిపైనా కోపం లేదని, ఎవరికీ నష్టం కలిగించాలన్న ఉద్దేశం లేదని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడటం, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించడమే తన ఆకాంక్ష అని చెప్పారు. మంచి సంకల్పంతో, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు కొందరికి ఇబ్బందులు కలిగినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదన్నారు.

తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ నిర్ణయం తీసుకున్న సమయంలోనూ కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కొందరి మనసులు నొచ్చుకుని ఉండవచ్చని చెప్పారు. అయితే ఈ కార్యక్రమం వల్ల రాబోయే తరాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నగరంలోని చెరువులను కాపాడటం, వాటి సహజ విస్తీర్ణాన్ని తిరిగి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

నాగార్జున సహకారం అభినందనీయం

తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణలో భాగంగా గతంలో 14 ఎకరాలకే పరిమితమైన చెరువును సుమారు 30 ఎకరాల విస్తీర్ణానికి అభివృద్ధి చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు అక్కినేని నాగార్జున రెండు ఎకరాల స్థలాన్ని అందించి సమాజ ప్రయోజనం కోసం ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. నాగార్జున తన ఉదాత్తమైన నిర్ణయంతో సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలోనూ కథానాయకుడిగా నిలిచారని ప్రశంసించారు.

కార్యక్రమానికి తక్కువ సమయం ఉన్నప్పటికీ ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జునకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే వారిని గౌరవిస్తామని గతంలోనే శాసనసభ వేదికగా ప్రకటించామని గుర్తుచేశారు. అందులో భాగంగానే కార్యక్రమానికి వచ్చిన వెంటనే నాగార్జునకు శాలువా కప్పి సత్కరించినట్లు వెల్లడించారు.

చెరువుల నగరంగా హైదరాబాద్ పూర్వ వైభవం తీసుకొస్తాం

హైదరాబాద్ నగరమంటేనే చెరువులు, కొండలు, అద్భుతమైన సహజ శిలారూపాలని ముఖ్యమంత్రి అన్నారు. గొలుసుకట్టు చెరువులతో పాటు ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన శిలారూపాలు నగరానికి ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చాయని వివరించారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో 1,372 చెరువులు ఉండేవని, వివిధ కారణాలతో వాటిలో దాదాపు 50 శాతం కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నగరాలకు వలస వచ్చిన పేదలు జీవనాధారం కోసం మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకోవడం, కొందరు స్వార్థపూరితంగా చెరువులను ఆక్రమించడం, ప్రభుత్వాల నిర్లక్ష్యం వంటి అనేక కారణాలతో చెరువుల ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. కొన్ని చెరువులు 10 ఎకరాల నుంచి 500 ఎకరాల వరకు విస్తీర్ణంలో ఉండాల్సి ఉండగా, ఆక్రమణల కారణంగా వాటి అసలు స్వరూపమే మారిపోయిందని చెప్పారు.

తమ్మిడికుంటతో పాటు బతుకమ్మకుంట, బుమ్‌రుక్నుద్దౌలా, సున్నం చెరువు, నల్లచెరువు, ఫాక్స్ సాగర్, మియాపూర్ చెరువు వంటి దాదాపు 20 చెరువులను పునరుద్ధరించి సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నగరంలోని చెరువులను ఆక్రమణల నుంచి కాపాడటానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

చెరువుల ఆక్రమణలే నగర ముంపునకు ప్రధాన కారణం

వర్షాలు కురిసినప్పుడు హైదరాబాద్ రహదారులు జలమయమవడం, గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడం, కాలనీలు నీట మునగడం వంటి సమస్యలకు కారణాలను ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. నీరు నిల్వ ఉండాల్సిన ప్రాంతాలను మనమే ఆక్రమించుకుంటే, చివరకు మనం నివసించే ప్రాంతాల్లోకి నీరు వస్తోందని వ్యాఖ్యానించారు. ఫలితంగా బస్తీల్లో నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువులు, నీటి ప్రవాహ మార్గాలను కాపాడుకోవడం ద్వారా మాత్రమే నగరానికి వరద ముప్పును తగ్గించగలమన్నారు. చెరువుల పునరుద్ధరణతో వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలిపారు.

1908 వరదల తర్వాతే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మాణం

1908లో హైదరాబాద్ నగరాన్ని భారీ వరదలు ముంచెత్తాయని, ఈ విపత్తులో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అప్పటి నిజాం నవాబు భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా ముందుచూపుతో ఆలోచించి, అంతర్జాతీయ స్థాయిలో నిపుణుల సేవలను తీసుకున్నారని తెలిపారు. ప్రఖ్యాత ఇంజినీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను నియమించి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నిర్మాణం చేపట్టారని వివరించారు.

1920 నాటికి ఈ జలాశయాల నిర్మాణం పూర్తయిందని, వందేళ్లకు పైగా గడిచినా నేటికీ హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఆనాటి పాలకులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

చారిత్రక కట్టడాలకు నిలయంగా ఒకప్పటి మూసీ

నిజాం పాలన కాలంలోనే వందేళ్ల క్రితం మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని ముఖ్యమంత్రి వివరించారు. మూసీ నది వెంట పురానాపూల్ వంతెన, సిటీ కాలేజీ, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి, బ్రిటిష్ రెసిడెన్సీ వంటి అనేక చారిత్రక కట్టడాలను నిర్మించారని తెలిపారు. ఆ ప్రాంతం ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా విలసిల్లిందన్నారు. అయితే అనంతర ప్రభుత్వాలు మూసీ నది పరిరక్షణకు తగినంత ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు నగరానికి జీవనాధారంగా ఉన్న మూసీ నది నేడు మురికికూపంగా మారిపోయిందని, చివరకు నది తన సహజ స్వరూపాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు.

మూసీ కాలుష్యంతో నల్గొండ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

మూసీ నదిలో పేరుకుపోయిన కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నది కాలుష్యం కారణంగా అక్కడి ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాను స్వయంగా ఆ ప్రాంతంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించానని,రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నానని చెప్పారు.

నల్గొండ జిల్లాలో ఒకవైపు ఫ్లోరైడ్ సమస్య ప్రజలను వేధిస్తుండగా, మరోవైపు మూసీ కాలుష్యం వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. కాలుష్య నీటి ప్రభావంతో ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం దెబ్బతింటున్నాయని వివరించారు. అక్కడి రైతులు తమ ప్రాంతంపై పాలకులు కక్ష కట్టి కాలుష్య నీటిని వదిలి తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

కొత్తగా పెళ్లైన జంటలు కూడా ఆ ప్రాంతంలో నివసించేందుకు భయపడే పరిస్థితులు ఉన్నాయని, పుట్టబోయే పిల్లల ఆరోగ్యంపై కాలుష్య ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపాలంటే మూసీ నదిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

సబర్మతీ, గంగా, యమునా నదుల తరహాలో అభివృద్ధి

దేశంలోని సబర్మతీ నది పరివాహక ప్రాంతంతో పాటు ఉత్తరప్రదేశ్‌లో గంగా నది,ఢిల్లీలో యమునా నది పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే నదుల పరివాహక ప్రాంతాల్లోనే నాగరికతలు అభివృద్ధి చెందాయని,అక్కడి నుంచే ఆర్థిక వ్యవస్థలు విస్తరించాయని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల అభివృద్ధి వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటకం, వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. దక్షిణ కొరియాలో నదీ పరివాహక ప్రాంతాలను అద్భుతంగా అభివృద్ధి చేసి, రోజులో 24 గంటల పాటు ఆర్థిక కార్యకలాపాలు జరిగేలా ఏర్పాటు చేసుకున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కూడా మూసీ నదిని ప్రక్షాళన చేసి, నగర ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మూసీ ప్రక్షాళనతో కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, నదీ పరివాహక ప్రాంతాల అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు.

బాధితులకు నూటికి నూరు శాతం అండగా ఉంటాం

మూసీ ప్రాజెక్టు అమలులో ఎవరైనా బాధితులు ఉంటే వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు కారణంగా ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూస్తామని, బాధితులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మూసీ ప్రక్షాళన విషయంలో రాజకీయ నాయకులు తమ భేషజాలను పక్కనపెట్టి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు,ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివృద్ధి కోసం అందరూ ఒకే వేదికపైకి వచ్చి సహకరించాలని కోరారు.

మురికికూపంగా మారిన మూసీకి పూర్వ వైభవం

మూసీ నదిలో మనుషుల మృతదేహాలు, పశువుల కళేబరాలు, ఇతర వ్యర్థాలు చేరి నది పూర్తిగా మురికికూపంగా మారిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది మానవ తప్పిదాలు, ప్రభుత్వాల వైఫల్యాల ఫలితమని అన్నారు. నదిలోకి చేరుతున్న కాలుష్యాన్ని అరికట్టి, నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించి, నదిని తిరిగి జీవనదిగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.మూసీ నది ప్రక్షాళన వల్ల హైదరాబాద్‌తో పాటు దిగువ ప్రాంతాల ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యంతో చేపడుతున్నామని, తొలి విడత పనులను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు.

తమ్మిడికుంట నిర్వహణలో మహిళా సంఘాలకు బాధ్యతలు

పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పరిశుభ్రంగా, సుందరంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నిర్వహణ సక్రమంగా లేకపోతే మళ్లీ చెరువు పూర్వపు దుస్థితికి చేరుకునే ప్రమాదం ఉందన్నారు. అందుపల్ల సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్‌తో పాటు ఇందిరా మహిళా శక్తి సంఘాల మహిళలకు చెరువు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

చెరువు పరిసరాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే దుకాణాల ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు చెరువు కేంద్రంగా చిన్నచిన్న ఆర్థిక కార్యకలాపాలు జరిగేలా చూడాలని సూచించారు. దీనిని 'చెరువు ఆధారిత ఆర్థిక వ్యవస్థ'గా అభివృద్ధి చేయాలన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు వేదికగా తమ్మిడికుంట

తమ్మిడికుంట చెరువు కేవలం పర్యాటక ప్రాంతంగానే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే కేంద్రంగా కూడా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. గ్రామాల నుంచి నగరాలకు వచ్చి స్థిరపడిన ప్రజలు తమ పండుగలు, సంప్రదాయాలను కొనసాగించుకునేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.

దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలను ప్రజలు ఇక్కడ సామూహికంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ముఖ్యంగా దసరా సందర్భంగా జమ్మి చెట్టు పూజకు ప్రాధాన్యం ఉన్నందున చెరువు వద్ద ఒక జమ్మి చెట్టును నాటాలని అధికారులకు సూచించారు.

చెరువుల పునరుద్ధరణతో పర్యావరణానికి మేలు జరగడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మహిళలకు ఉపాధి, పిల్లలకు వినోదం,సమాజానికి సాంస్కృతిక వేదిక అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు

ప్రజాపద్దుల సంఘం చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినీనటుడు అక్కినేని నాగార్జున విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలు గద్వాల విజయలక్ష్మి, శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, హైడ్రా కమిషనర్ రంగనాథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం: కేటీఆర్



నిర్మల్, నవంబర్ 11 :

తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నిర్మల్‌లో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. రైతులకు ధైర్యం చెప్పాల్సిన ముఖ్యమంత్రి గ్రామాల్లో నాటకాలు వేయాలని సూచించడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల కష్టాలపై దృష్టి పెట్టకుండా తన గడ్డం గురించి ముఖ్యమంత్రి అందోళన చెందుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి కేసీఆర్‌ను తిరిగి గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోయి కూలీలు ఉపాధి కోల్పోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రతి వ్యవసాయ కూలీకి నెలకు రూ.వెయ్యి చొప్పున 36 నెలలకు మొత్తం రూ.36 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే నాలుగు విడతల రైతుబంధు నిధులు విడుదల చేయాలని కోరారు. కరువు పరిస్థితుల్లో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేయడంతో పాటు ఇంకా పెండింగ్‌లో ఉన్న రుణమాఫీని పూర్తిచేయాలని సూచించారు. రైతులకు సాగునీరు, విద్యుత్ అందిస్తామనే భరోసా కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు.

రైతుబంధు, రైతుబీమా పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. యూరియా కొరత, ధాన్యం కొనుగోళ్ల సమస్యలు, పంటలకు బోనస్ హామీ అమలుకాకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని, కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ కక్షతో పక్కనపెట్టారని ఆరోపించారు. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటిని సమర్థంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు. ప్రకృతి వల్ల వచ్చిన కరువు కంటే పాలకుల వైఫల్యాలే రాష్ట్రంలో నీటి సమస్యను పెంచాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపైనా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో ఓట్లు, సీట్లు కావాలని కోరుతున్న బీజేపీ నాయకులు రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ మనసులో తెలంగాణకు స్థానం లేదా అని నిలదీశారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడంలో చిత్తశుద్ధి ఉంటే బీజేపీ నాయకులు ప్రధాని నివాసం ఎదుట ధర్నా చేయాలని సవాల్ విసిరారు. ఆదిలాబాద్‌లోని సీసీఐ ఫ్యాక్టరీ, నిర్మల్‌కు మంజూరుకావాల్సిన నవోదయ విద్యాలయం అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రం నుంచి జిల్లాకు తగిన ప్రయోజనాలు అందడం లేదని ఆరోపించారు. పొరుగు రాష్ట్రాలకు కరువు బృందాలు వెళ్తున్నప్పటికీ తెలంగాణలోని పరిస్థితులను కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, యువత, మహిళలు, దళితులు సహా వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో అప్పులు పెరుగుతున్నప్పటికీ సంక్షేమ పథకాలకు నిధులు అందడం లేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు, కాళేశ్వరం, సదర్‌మాట్ బ్యారేజీ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నీటి వినియోగంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు నీరు అందుతుంటే తెలంగాణలోని గోదావరి పరివాహక ప్రాంతమైన నిర్మల్‌లో కరువు పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయని నిలదీశారు. ఈ సభలో నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్‌కిషన్ రెడ్డి, మాజీ మంత్రులు జోగు రామన్న, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

పరిశుభ్రంగా, పచ్చదనంతో,పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు ఈ గుర్తింపు లభించింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని జీహెచ్ఎంసీ ఈ పురస్కారానికి ఎంపికైంది.

ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్‌ను హరిత నగరంగా, నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వివిధ ప్రమాణాల ఆధారంగా నగరానికి ఈ గుర్తింపు లభించడం హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. నగరంలో పరిశుభ్రతను మరింత పెంపొందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఈ పురస్కారం సాధించడంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం అంకితభావంతో చేస్తున్న కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతిరోజూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు. ఇది వారి సమష్టి కృషికి దక్కిన గౌరవమని అభివర్ణించారు.

హైదరాబాద్‌లో పారిశుద్ధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, పట్టణ పరిశుభ్రతను పెంపొందించడం, పచ్చదనాన్ని విస్తరించడం ద్వారా నగరాన్ని పరిశుభ్రమైన, పర్యావరణహితమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో లభించిన ఈ గుర్తింపు భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులకు, సిబ్బందికి ప్రోత్సాహకంగా నిలుస్తుందని తెలిపారు.

భారతీయ కళల వారసత్వాన్ని కొనసాగిద్దాం

- పిల్లల సృజనాత్మకతను వెలికి తీసేలా ప్రోత్సహించాలి.
- సెల్ ఫోన్ బానిసత్వానికి దూరంగా ఉండాలి.
- జిల్లా అడిషనల్ సిపి రామానుజం.
- హోరెత్తిన రాష్ట్రస్థాయి బాలోత్సవ్ సంబురాలు.
- పలు జిల్లాల నుంచి హాజరైన బాల కళాకారులు.



ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 11 (భద్రాద్రిన్యూస్):
మనదేశ కళల వారసత్వాన్ని ప్రతి తరం వారు కొనసాగించాలని రాష్ట్రస్థాయి బాలోత్సవ్ సంబురాల ప్రారంభ సభలో జిల్లా అడిషనల్ పోలీస్ కమిషనర్ రామానుజం తెలియజేశారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం వారధి ఫౌండేషన్, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ వేడుకల ప్రారంభోత్సవానికి అడిషనల్ సిపి రామానుజం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన దేశానికి చెందిన కళారూపాలు ప్రపంచవ్యాప్తంగా అందరినీ ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. మన సాంప్రదాయ జానపద కళారూపాలకు రోజురోజుకూ సినిమాల్లోనూ అత్యధిక ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు.
పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేలా తల్లిదండ్రులు నిత్యం ప్రోత్సహించాలని కోరారు. పిల్లలు సెల్ఫోన్ బానిసత్వానికి గురికాకుండా సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సృజనాత్మకతను పెంపొందించే కళలను నేర్చుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా , దృఢంగా రూపొందుతారని, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఖమ్మం బాలోత్సవ్ సంబురాల సభలో వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ బాలోత్సవంలో పాల్గొనడమే పిల్లలకు గొప్ప విజయం అని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ సంబురాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, డాక్టర్ కాటమనేని రాజకుమార్, నృత్యదర్శకులు ఆర్ ఎస్ ప్రసాద్, న్యాయ నిర్ణేతలు లింగం శ్రీనివాసరావు, జైపాల్, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ బాధ్యులు
చిక్కుళ్ల వెంకటేష్, పగిల్లపల్లి రాజు,
ఆర్ ఎస్ ప్రసాద్ ,రాజేష్ ,భవాని శంకర్, ముకేశ్, నాని,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

--హోరెత్తిన రాష్ట్రస్థాయి బాలోత్సవ్ నృత్యాలు.
వారధి ఫౌండేషన్ ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు హోరెత్తాయి. బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, పలు జిల్లాల నుంచి బాలలు 300 మందికి పైగా పోటీలలో పాల్గొన్నారు. తొలి రోజు సాంప్రదాయ విభాగాలలో జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలు తమ సృజనాత్మకతకు దర్పణం పట్టారు. నెమళ్ళు నాట్యం ఆడినట్లుగా సాంప్రదాయ వస్త్రధారణలో సంగీతానికి అనుగుణంగా స్టెప్పు లేస్తూ బాలల ప్రదర్శించిన నృత్యాలు సబికులను
ఉర్రూతలుగించాయి. అతిపెద్ద డిజిటల్ స్క్రీన్ పై , డిజిటల్ లైట్ల వెలుగులతో బాల బాలికలు ప్రదర్శించిన నృత్యాలను తల్లిదండ్రులు తిలకించి మురిసిపోయారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలన్ని సబికులని కనువిందు చేశాయి.
సోలో క్లాసికల్ , ఫోక్ డాన్స్ విభాగాలకు 200 ఎంట్రీస్, గ్రూప్ క్లాసికల్, ఫోక్ డాన్స్ కు గాను 40ఎంట్రీస్, ఫ్యాన్సీ డ్రెస్ విభాగానికి 50ఎంట్రీల ద్వారా బాల బాలికలు తమ సృజనతో కనువిందు చేస్తున్నారు. ఖమ్మం బాలోత్సవ్ పోటీలు గురువారం సాయంత్రం వరకు జరుగుతాయని, అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో అతిధులు బహుమతి ప్రధానం చేస్తారని వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ నిర్వాకులు తెలియజేశారు. ఖమ్మంలో తొలిసారిగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ కు బాల బాలికల నుంచి అనూహ్య స్పందన రావడంతో నిర్వాహకుల్లో ఆనందోత్సవాలు
వెల్లువిరుస్తున్నాయి.









చుంచుపల్లిలో రూ. 47 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

- మౌలిక వసతుల కల్పనే లక్ష్యం: ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) : ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విస్తరణే లక్ష్యంగా పనిచేస్తున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం చుంచుపల్లి మండల పరిధిలో రూ. 47 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా పెనగడప-అంబేద్కర్ నగర్ (రూ. 10 లక్షలు), వెంకటేశ్వర కాలనీలలో (రూ. 10 లక్షలు) నిర్మించిన వీవో భవనాలతో పాటు, బంజారాహిల్స్ నందతాండాలో రూ. 12 లక్షలతో వేసిన సీసీ రోడ్డు, గరిమెళ్ళపాడులో రూ. 15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీవో భవనాలు మహిళా సంఘాల బలోపేతానికి ఎంతో తోడ్పడతాయని, సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పు - వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయండి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) :. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా వ్యాప్తంగా ముందస్తు వ్యవసాయ కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. భూగర్భ జలాల లభ్యతకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, నీటిని అధికంగా వాడే వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. రబీ 2026-27 సీజన్‌లో జిల్లాలో సాగు విస్తీర్ణం సుమారు 31 శాతం తగ్గి 1,38,695 ఎకరాలకు పరిమితం కావచ్చని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా గత ఏడాది 89,348 ఎకరాల్లో సాగైన వరిని ఈసారి 29,300 ఎకరాలకు పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వరికి బదులుగా ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తూ, పప్పుధాన్యాల సాగును 9,300 ఎకరాలకు, నూనెగింజల సాగును 3,509 ఎకరాలకు పెంచేలా ప్రణాళిక రూపొందించారు. ఎంఏఎన్‌పి2026-27 పథకం కింద రైతులకు సబ్సిడీపై పప్పుధాన్యాల విత్తనాలను సరఫరా చేస్తున్నారు.జిల్లాలోని మొత్తం 60,957 బోరుబావుల్లో 49,978 పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని, ఉన్న నీటిని బిందు సేద్యం, మల్చింగ్ పద్ధతుల ద్వారా పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్‌పామ్, యూకలిప్టస్ తోటల్లో వేరుశనగ, అరటి, మినుము వంటి అంతర పంటలు సాగు చేయడం వల్ల అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. అశ్వారావుపేట మండలంలో యూకలిప్టస్ తోటల్లో వేసిన మినుము అంతర పంటను ఆయన స్వయంగా పరిశీలించారు. నవంబర్ 30 వరకు గ్రామాల్లో 'కేత్ బచావో అభియాన్' ద్వారా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జియో ట్యాగింగ్ ద్వారా పంటల పరిస్థితిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

క్రైస్తవ సోదరులు ఐకమత్యంతో ముందు సాగాలి

- యేసు సమాజ సేవలో శాంతియుత మార్గంలో నడుద్దాం
- మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రధాన సలహాదారుడు పాస్టర్ యేసేపు పిలుపు



కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్):- మండలంలోని క్రైస్తవులంతా ఐకమత్యంతో ముందు సాగాలని పాస్టర్ ఫెలోషిప్ మండల ప్రధాన సలహాదారుడు పాస్టర్ గుండ్ల యేసుపు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మద్దులపల్లి రారాజు ప్రార్థన మందిరంలో జరిగిన మండల పాస్టర్ ఫెలోషిప్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులందరినీ కలుపుకొని ముందుకు సాగాలని ప్రేమ శాంతియుతంగా ఫెలోషిప్ ను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మండల పరంగా క్రిస్టియన్స్ కు రావాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను తక్షణమే అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా కలకోట్ రాజన్న సెక్రటరీగా సురపల్లి త్యాగరాజు ట్రెజరర్ గా బాడ సురేష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పాస్టర్లు అబ్రహం,రమేష్, డానియల్, ఖమ్మం రమేష్ , యోసేబు తదితరులు పాల్గొన్నారు.

ఉసిరికాయలపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి!

- ఇద్దరు పేకాటరాయుళ్లు అదుపులో..
రూ.13 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఆటో స్వాధీనం



కారేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై బుధవారం పోలీసులు ఆకస్మికంగా మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, రూ.13 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామ శివారులో సుమారు ఎనిమిది మంది పేకాట ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. పోలీసుల రాకను గమనించిన ఆరుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారవగా, మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఘటనా స్థలంలో లభించిన నగదు, సెల్‌ఫోన్లు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నూతన ఎస్ఐగా వి. రమేష్ బాధ్యతలు చేపట్టిన రెండో రోజే పేకాట స్థావరంపై దాడి జరగడం మండలవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా పోలీసుల నిఘా కొనసాగుతుండటంతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిలో కలకలం మొదలైంది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

పద్మావతి గనిలో వెంటిలేషన్ సమస్యను పరిష్కరించండి

- ఏఐటీయూసీ డిమాండ్



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) : పద్మావతి గనిలో గత ఏడాదిన్నరగా నెలకొన్న వెంటిలేషన్ సమస్యను తక్షణమే పరిష్కరించి, కార్మికులకు మెరుగైన పని వాతావరణం కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం గని మేనేజర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గనిలో సరైన గాలి ప్రసరణ లేక, రిటర్న్ గాలిలోనే ప్రయాణించాల్సి రావడంతో కార్మికులు తీవ్ర అలసటకు, శారీరక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్వయంగా పని ప్రదేశాలను పరిశీలించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కార్మికుల భద్రత దృష్ట్యా సేఫ్టీ బూట్లు, సాక్సులు, గ్లౌజులు, రేడియం స్టిక్కర్లతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే సరిపడా కోల్ బర్మాలు, డ్రిల్ బిట్లు, టెక్నీషియన్లకు అవసరమైన టూల్స్ అందించాలని, స్పేర్ కేజీని సిద్ధంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెంట్రల్ కార్యదర్శి జి. వీరస్వామి, ఫిట్ కార్యదర్శి భూక్య రమేష్, ఆఫీస్ బేరర్ ఎస్. నాగేశ్వరరావు, నాయకులు రామ్ చందర్, శశివర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కుమార్ రావు, ధర్మ, సంతానం, నరేష్, కోటేశ్వరరావు, సురేష్, సంజీవ్, హుసేన్, వెంకట్, చంద్రశేఖర్, విక్రమ్, సుధాకర్, రామస్వామి, రామారావు, మోహన్, మదనయ్య, కనకయ్య, నగేష్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ రమేష్‌కు డీవైఎఫ్ఐ నాయకుల ఘన స్వాగతం!

- పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన యువజన సంఘం నాయకులు.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్ష



కారేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్‌ను డీవైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు రక్షణ కల్పించేందుకు నూతన ఎస్ఐ ప్రత్యేక చొరవ చూపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. యువతలో చైతన్యం కల్పించడంతో పాటు వారికి సరైన మార్గనిర్దేశం చేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య పరస్పర విశ్వాసం, సత్సంబంధాలు బలోపేతం కావాలని, మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు డీవైఎఫ్ఐ తరపున తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి. రమేష్‌కు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక పిచికారీ కార్యక్రమం

- మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -- సర్పంచ్ అత్తం మమత





వాజేడు, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): ఏటూరునాగారం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు, వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యోషిత సూచనలతో ఏడుచర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముత్తారం, పాతూరు గ్రామాల్లో దోమల నివారణకు ప్రత్యేక మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అత్తం మమత ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లోని ఇళ్లు, పరిసర ప్రాంతాలు, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు, పశువుల పాకలు, మేకల షెడ్లలో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అత్తం మమత గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడుచర్లపల్లి గ్రామ సర్పంచ్ అత్తం మమత, ముత్తారం వార్డు సభ్యుడు గణేష్, వైద్య సిబ్బంది హెచ్‌ఈఓ కోటిరెడ్డి, హెచ్ఏ శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు గోపమ్మ, సుశీల, కౌసల్య వెంకటమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో దండోరా వేయించి ప్రజలకు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
గురువారం
12 , నవంబర్ , 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

తల్లి భారత లక్ష్మీ నేత్రాలను దానం చేసిన కుమారులు



ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 11, (భద్రాద్రిన్యూస్):
స్థానిక ముస్తఫా నగర్ లో అనారోగ్యంతో మరణించిన తమ మాతృమూర్తి భారత లక్ష్మి నేత్రాలను కుమారులు ఖమ్మం నేత్ర నిధికి బుధవారం నేత్రదానం చేశారు. తమ మాతృమూర్తి నేత్రాలను దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించవచ్చనే సదుద్దేశంతో కుమారులు తీర్థాల శ్రీనివాసరావు, తీర్థాల ప్రభాకర్, తీర్థాల శివాజీ నిర్ణయం తీసుకొని తల్లి నేత్రాలను దానం చేశారు. ఇదే విధంగా వివిధ కారణాలవల్ల మరణించిన వారి నేత్రాలను దానం చేసి ఎందరికో కంటి చూపు ప్రసాదించి వెలుగులు నింపాలని జర్నలిస్టు తీర్థాల శివాజీ తెలియజేశారు.

బానోత్ దస్యా మృతికి సర్పంచ్ హీరాలాల్ ఘన నివాళి

- పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్..
కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



కారేపల్లి , నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన బానోత్ దస్యా (75) బుధవారం ఆకస్మికంగా మృతి చెందింది. ఆమె మరణవార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ వెంటనే అక్కడికి చేరుకుని పార్థివదేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వ్యక్తి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భిక్కులాల్, వార్డు సభ్యుడు కిషన్, గ్రామపంచాయతీ సిబ్బంది రాందాస్ తదితరులు పాల్గొని బానోత్ దస్యా పార్థివదేహానికి నివాళులర్పించారు.

కామేపల్లి మండలంలోని అయ్యప్ప దీక్ష స్వాముల కుటుంబాలకు ఉచిత వైద్య సేవ

- అయ్యప్ప దీక్ష స్వాములకు ఉచిత వైద్య పరీక్షలు
- డాక్టర్ రాంప్రసాద్ స్వామి,



కామేపల్లి, నవంబర్11 (భద్రాద్రి న్యూస్):- కామేపల్లి మండల కేంద్రంలో 41 రోజులు దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తానని ఆదిత్య హాస్పిటల్ నిర్వహణకులు డాక్టర్ రాంప్రసాద్ స్వామి బుధవారం కామేపల్లి మండల కేంద్రంలో వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కామేపల్లి షిరిడి సాయిబాబా మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న హరిహర గురు క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కామేపల్లి మండలంలోని పరిసర ప్రాంతమైన 24 గ్రామపంచాయతీలలో ఉన్న అయ్యప్ప స్వామి మాలదారులు 41 రోజులపాటు దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులకు తమ వంతు కృషిచేసి తమ ఆదిత్య వైద్యశాల తరపున ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఉచిత వైద్య పరీక్షలను వినియోగించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

తల్లంపాడులోకూరగాయల సంత ప్రారంభం

- సంతను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్



ఖమ్మం రూరల్, నవంబర్ 11(భద్రాద్రి న్యూస్):
మండల పరిధిలో ని తల్లంపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల సంతను బుధవారం గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, ఉప సర్పంచ్ గుడిబోయిన అరవింద్ ల చేతులేదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరార్థాం గ్రామంలో ఏర్పాటు చేసిన కూరగాయల సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ ప్రజలు నిత్యం కూరగాయల కోసం ఖమ్మం వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో గ్రామస్థులు కోరిక మేరకు సంత ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంత తల్లంపాడు తో పాటు చుట్టుపక్క గ్రామాలైన పాన్నెకల్లు, నరసింహ పురం, కొండాపురం,గోపాలరావుపేట, మునిగేపల్లి, మాదాపురం, నేలపట్ల, అగ్రహారం, ఎడవల్లి తదితర గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, నవీన్, తిరపయ్య, విజయ్, గోపి, సిపిఎం నాయకులు యామిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కారేపల్లి అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష..

- పనుల వేగవంతానికి అధికారులకు దిశానిర్దేశం!
- సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి.. సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి: మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల



కారేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల సూచించారు. కారేపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఆమె అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులపై చర్చించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందించాలని ఆలేటి ప్రమీల సూచించారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మ, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ట్రాక్టర్ యజమాని దుర్మరణం





అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గుంపెన కే కాలనీ జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గు లోడుతో వస్తున్న టిప్పర్ లారీ అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ట్రాక్టర్ యజమాని అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చండ్రుగొండ వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను, కిష్టారం నుంచి కొత్తగూడెం వైపు వస్తున్న బొగ్గు టిప్పర్ లారీ వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో చండ్రుగొండ మండలం దామరచర్ల పంచాయతీ పరిధిలోని రామక్కబుంజర గ్రామానికి చెందిన పద్దం వెంకటేశ్వర్లు (42) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వెంకటేశ్వర్లు స్వయంగా ట్రాక్టర్ యజమాని కావడం, ఈ ఆకస్మిక ప్రమాదంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ప్రమాద ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనేఅన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహారెడ్డి తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించి, బొగ్గు లోడుతో ఉన్న టిప్పర్ లారీని , డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామస్తుల ఆవేదనలాలీలు అధిక వేగంతో (హై స్పీడ్), ఓవర్‌లోడ్‌తో వెళ్తుండటం, తెల్లవారే సమయానికి డ్రైవర్లు నిద్రమత్తులోకి జారుకోవడం వల్లనే ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, గ్రామాల మీదుగా ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



అన్నపురెడ్డిపల్లిలోని గిరిజన బాలుర వసతి గృహంలో అంతులేని నిర్లక్ష్యం

– నల్లాలు లేక రోడ్డుపాలవుతున్న తాగునీరు.. పడకేసిన పారిశుధ్యం



అన్నపురెడ్డిపల్లి నవంబర్11(భద్రాద్రి న్యూస్): విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ ఆశయాలకు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహం తూట్లు పొడుస్తోంది. అధికారుల పర్యవేక్షణ లోపం, బాధ్యతారాహిత్యపు ధోరణి వెలసిఆ హాస్టల్‌ను సమస్యల సుడిగుండంలోకి నెట్టాయి. ఒకవైపు ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పర్యవేక్షణ కొరవడటంతో వసతి గృహం దుస్థితి దయనీయంగా మారింది.

నీటి బొట్టుకూ కటకటే.. కానీ ఇక్కడ మాత్రం కోట్లు వృథా!

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. తాగునీటి చుక్క కోసం భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తలెత్తవచ్చని, ప్రతి నీటి బొట్టును కంటికి రెప్పలా సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్‌తో సహా పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నారు. ప్రజాధనంతో ఏర్పాటయ్యే మౌలిక వసతులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు.

కానీ, అధికారుల ఈ హెచ్చరికలు అన్నపురెడ్డిపల్లి గిరిజన బాలుర వసతి గృహ గుమ్మాన్ని దాటడం లేదు. హాస్టల్ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన నీటి కుళాయిలకు కనీసం నల్లాలు (ట్యాప్స్) బిగించాలన్న కనీస సోయి కూడా ఇక్కడి సిబ్బందికి లేకపోవడం విచారకరం. ఫలితంగా నిత్యం వేలాది లీటర్ల తాగునీరు వృథాగా రోడ్డుపైకి పారుతోంది. కళ్ల ముందే విలువైన నీరు వృథాగా పోతున్నా, అటువైపు కన్నెత్తి చూసేవారే కరువయ్యారు. నీటి ఎద్దడి ముంచుకొస్తున్న తరుణంలో ప్రభుత్వ అధికారులే ఇలాంటి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం పట్ల స్థానికులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.





మూలనపడ్డ మరుగుదొడ్లు.. ప్రశ్నార్థకంగా పారిశుధ్యం

ఇక వసతి గృహంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు గాలికొదిలేశారు. విద్యార్థుల సౌకర్యార్థం కోట్ల రూపాయలతో నిర్మించిన మరుగుదొడ్లు సరైన నిర్వహణ లేక పూర్తిగా నిరుపయోగంగా మారాయి. ఎక్కడికక్కడ ముఠికిపేరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకోవడం లేదు. పారిశుధ్యం పూర్తిగా పడకేయడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు.

ఈ వైఫల్యాలన్నింటికీ కేవలం నిర్వహణ లోపమే కారణమా? లేక అంతర్గతంగా ఇంకేదైనా జరుగుతోందా? అనే కోణంలో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. హాస్టల్ వార్డెన్ వ్యవహారశైలిపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిధులు వస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు ఎందుకు జరగడం లేదో సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

చర్యలు ఏవి?

తాగునీటి వృథాను అరికట్టడంలో, హాస్టల్‌లో పారిశుధ్య పనులను పర్యవేక్షించడంలో విఫలమైన సంబంధిత వార్డెన్ బాధ్యులైన అధికారులపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలయాపన చేయకుండా తక్షణమే స్పందించి వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టరేట్ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి తనిఖీలు చేపడతారో లేదో వేచి చూడాలి!

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది



వైరా, నవంబర్ 11, భద్రాద్రి న్యూస్ :
ఖమ్మంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ లో పాల్గొనడం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలియజేశారు. పలు జిల్లాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

– హ్యాపీగా నృత్యం చేశాను... పసుమర్తి హంసిక.

భక్త రామదాసు కళాక్షేత్రం వేదికపై నేను తొలిసారిగా సాంప్రదాయ నృత్యం ప్రదర్శించడం అద్భుతమైన అనుభూతికి గురయ్యాను. పెద్ద వేదికపై పెద్ద పోటీలలో పాల్గొనడం హ్యాపీగా ఉంది. ఇప్పటివరకు మా ప్రాంతంలోని వేదికల పైనే నృత్యం చేశాను. మా గురువు వద్ద నేర్చుకున్న సాంప్రదాయ నృత్యాన్ని ఇక్కడ ప్రదర్శించడం మర్చిపోలేని జ్ఞాపకం.

– ఈ నృత్య ప్రదర్శన మర్చిపోలేని జ్ఞాపకం... శ్రీ హర్షిత.

రాష్ట్రస్థాయి పోటీలలో జానపద విభాగంలో నృత్యం చేయడం మర్చిపోలేని జ్ఞాపకంగా భావిస్తున్నాను. జానపదం లోని పలు రకాల నృత్యాలను నేర్చుకున్నాను. ఈ పోటీలలో బంజారా నృత్యాన్ని ప్రదర్శించినప్పుడు కరతాళ ధ్వనులు మారుమ్రోగడం వినూత్న అనుభూతిని కలిగించింది. అతిపెద్ద డిజిటల్ స్క్రీన్ , డిజిటల్ లైట్ల వెలుగుల్లో నా నృత్యాన్ని చూసి పేరెంట్స్ హ్యాపీ అయ్యారు.

మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తాం

తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 11 భద్రాద్రిన్యూస్ : ఖమ్మం నగరంలోని మున్నూరు కాపు బాలుర వసతి గృహంలో తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఆర్జేసి కృష్ణ, జిల్లా కార్యదర్శిగా బచ్చు విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఆర్జేసి కృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా కమిటీ బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి, సంక్షేమానికి, విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, యువతకు సరైన మార్గదర్శనం కల్పిస్తామని తెలిపారు. మున్నూరు కాపుల ఐక్యతను బలోపేతం చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా కార్యదర్శి బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, సంఘంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటూ నాయకులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. మున్నూరు కాపు ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజం విద్యా, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ నాయకత్వంలో జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తూ, యువతకు మరియు విద్యార్థులకు ప్రోత్సాహం అందించి, సమాజ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. లక్కినేని సుధీర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యతే సమాజ అభివృద్ధికి ప్రధాన బలమని, ప్రతి ఒక్కరూ సంఘం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. నూతన కమిటీకి తమ సంపూర్ణ సహకారం అందిస్తూ సమాజ సంక్షేమం కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు, జేఏసీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని వెల్లడించారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యకు ఘన సన్మానం

- మరోసారి అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా మైనార్టీ కాంగ్రెస్ నాయకుల అభినందనలు
- శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎం.డి. ఫజల్





ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మరోసారి ఎన్నికైన దొబ్బల సౌజన్యకు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు ఎం.డి. ఫజల్ ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎం.డి. ఫజల్ మాట్లాడుతూ దొబ్బల సౌజన్య మరోసారి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మహిళల హక్కుల సాధనకు ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళలను మరింతగా రాజకీయాల్లో భాగస్వాములను చేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి దొబ్బల సౌజన్య మరిన్ని సేవలు అందించాలని ఎం.డి. ఫజల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ నాయకులు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు

హార్వెస్ట్ విద్యార్థిని ఎంపిక!

- రాష్ట్ర జట్టులో డి. హరి హాసినికి చోటు.. జనవరిలో జార్ఖండ్‌లో జాతీయ పోటీలు
- రాష్ట్రస్థాయిలో రజత పతకాలు సాధించిన హార్వెస్ట్ విద్యార్థులు

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): ఖమ్మం హార్వెస్ట్ విద్యాసంస్థల విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థిని డి. హరి హాసిని ఎంపికై విశేష గుర్తింపు పొందింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన అండర్-19 రాష్ట్రస్థాయి బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీల్లో హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు సి.హెచ్. ఛత్రపతి, జె. సాయి ప్రతీక్ పటేల్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాలు సాధించారు.అదేవిధంగా బాలికల విభాగంలో ఖమ్మం జిల్లా తరఫున పాల్గొన్న హార్వెస్ట్ విద్యార్థిని డి. హరి హాసిని అంతర్‌జిల్లా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. దీంతో జనవరి 13 నుంచి 16వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది.

ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. జాతీయస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి రాష్ట్రానికి, జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని, ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. తమ విద్యాసంస్థల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా క్రీడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.



విద్యతోనే సమాజ ప్రగతి.. ఆజాద్ ఆశయాలకు త్రివేణి నీరాజనం





ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 11 (భద్రాద్రిన్యూస్) :-భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ విద్యావ్యవస్థ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషి, విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, అందరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఆయన ఆశయాలను విద్యార్థులకు వివరించారు. డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. విద్య అనేది వ్యక్తి వికాసానికే కాకుండా సమాజ అభ్యున్నతికి కూడా అత్యంత శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రతి విద్యార్థి విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంతో పాటు సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, నూతన ఆలోచనా విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ సమాన విద్యావకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రముఖులకు చిత్తారు వారి వివాహ ఆహ్వానం

- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేత



ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): అఖిల భారత యాదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ -- మాధవి దంపతుల కుమార్తె జోషిత, గురునాథ్‌ల వివాహ వేడుకకు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. ఈ నెల 15వ తేదీ ఆదివారం ఖమ్మంలోని బోనకల్ రోడ్డులో ఉన్న లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న వివాహ వేడుకకు సంబంధించి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌తో కలిసి చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రముఖులకు వివాహ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, ప్రముఖ వైద్యులు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, సురక్ష ఆసుపత్రి అధినేత గోంగూర వెంకటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పగడాల నాగరాజు, సీపీఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులను కలిసి వివాహ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తెల్లబోయిన రమణ యాదవ్, బండారు ప్రభాకర్, పొట్లపల్లి సాయికృష్ణ, తుప్పాతి రవి తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా.. అన్నదానం గొప్పది

- భక్త మండలి అధ్యక్షులు గోట్టుపర్తి శివాజీ
- హరిహర క్షేత్రంలో అయ్యప్పలకు నిత్యాన్నదానం ప్రారంభం.
- 41 రోజుల దీక్ష అయ్యప్ప శరణు ఘోషలతో వివిధ భక్తి భావాలతో భజన మండలి సభ్యులతో కొనసాగుతూనే ఉంటుంది



కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): మండల కేంద్రంలో స్థానిక శ్రీ హరిహర కురుక్షేత్రంలో అయ్యప్ప దీక్ష స్వాములకు 41 రోజులు పాటు మహా అన్నదానం కార్యక్రమాన్ని భక్త మండల అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం గొప్పదని దానిలో అయ్యప్ప దీక్ష స్వాములకు అన్న ప్రసాదం అందించడం ఉన్నతమైనదని ఆయన అన్నారు అయ్యప్ప దీక్ష స్వాములు వివిధ వ్యాపకాల్లో పనిచేస్తూ సమయానికి బిక్ష లేకపోవడం జరుగుతుందని అలాంటి వారికి సౌకర్యం కోసం ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాకులు గొట్టుపర్తి రఘుకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగం రామారావు స్వామి తంగేళ్లపల్లి తిరుపతయ్య స్వామి దమ్ములపాటి శివాజీ కేసగాని నాగయ్య యుగంధర్ డాక్టర్ శివకృష్ణ సతీష్ మనోజ్ నాగేష్ భుక్యాస్ శ్రీనివాస్ అశ్మీర రాందాస్ కోటగిరి రాము భక్తులు దాతలు బొట్లకుంట నరసింహారావు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప దీక్ష స్వాములకు మహా అన్నప్రసాదం

- శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రారంభించిన
- ఆదిత్య హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ రాంప్రసాద్ స్వామి.

కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్):-
మండల కేంద్రమైన కామేపల్లి షిరిడి సాయిబాబా మందిరంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప దీక్ష స్వాములకు 41 రోజులు నిత్యం కొనసాగే ఉచిత మహా అన్నదానం ప్రసాద కార్యక్రమాన్ని ఆదిత్య హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ రాంప్రసాద్ స్వామి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా తొలుత గ్రామంలో దీక్ష స్వాములు నగర సంకీర్తనల చేసి అనంతరం ప్రత్యేక పూజలు పడిపూజ నిర్వహించారు దీక్ష స్వాములు ఆచరించవలసిన పద్ధతులను క్రమశిక్షణకు దైవచింతన ఆధ్యాత్మిక భావన కలిగి ఉండే విధానాన్ని శర్మ గురు స్వామి దీక్షాపరులకు వివరించారు అనంతరం సుమారు 200 మంది అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ అధ్యక్షులు మెండ్రు పుల్లయ్య గురుస్వామి బ్రహ్మం గురుస్వామి భారతమ్మ హనుమంతు గురుస్వామి బిక్షం గునుగంటి వెంకటేశ్వర్లు జనార్ధన్ గురుస్వామి స్థానికులు కట్ట కిషోర్ ఆతోటి అచ్చయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు





బేతంపూడి రైల్వే స్టేషన్ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ఘనంగా ప్రారంభం

- గ్రామపంచాయతీ అభివృద్ధిలో మరో మైలురాయి - కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని

- గ్రామ సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్ అవిరళ కృషి, ప్రత్యేక చొరవతో



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం బేతంపూడి రైల్వే స్టేషన్ గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించి, గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ శ్రీకాంత్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి, పాలనను మరింత చేరువ చేయడమే లక్ష్యమని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న సర్పంచ్ కల సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంపీడీవో శ్రీమతి బి. భారతి, ఎంపీఓ జేఎల్‌జీ గాంధీ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వార్డు సభ్యులకు, గ్రామ పెద్దలకు మరియు ఆత్మీయ గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ శ్రీకాంత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

వైరాలో ప్రెస్ క్లబ్‌కు స్థలం ఏర్పాటు చేయాలి!

– జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

– ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



వైరా, నవంబర్ 11, (భద్రాద్రి న్యూస్) : నియోజకవర్గ కేంద్రమైన వైరాలో జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వైరా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తహసీల్దార్ సురేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సౌకర్యార్థం వైరాలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు.అదేవిధంగా జీవో నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు గుర్తించి పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణారావు, మెడ ప్రసాద్, సూతకాని ప్రేమ్ చందు, తాండ్ర రమేష్, పులి క్రిష్ణార్జున రావు, ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, మేడ సంపత్, కొత్త వెంకటేశ్వరరావు, నల్లమోతు శ్రీనివాసరావు, మేరుగు కృష్ణ, ఆది శ్రీకాంత్, అతావుల్లా, మహేష్, రఫీ, శేషగిరి, టీవీ నరసింహారావు, గద్వాల్ రవీందర్, సుతకాని శ్రీకాంత్, వీరారెడ్డి, అక్కిశెట్టి రవితేజ, లక్ష్మణాచారి, చెర్రీ, భుక్య శ్రీనివాసరావు, ధర్మపురి రవితేజ, పటిబండ్ల మహేష్, ఆదుని ప్రేమ్, ఇజ్జుగాని మురళి, దినేష్, నాగరాజు, చింతల వసంతరావు, పగడాల వెంకటకృష్ణ, సాయికృష్ణ, హరి, వెంకట్, నాగేశ్వరావు, గొల్లమందల బాబు, రిజ్వాన్, రేచర్ల నాగరాజు, కాకాటి వినోద్, మోదుగు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి బోనస్ చెల్లించే వరకు ఆందోళన విరమించేది లేదు

- రెండో రోజుకు చేరిన వీకేసీఎం ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

-- సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకోవాలి

-- కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వీకేసీఎం కోల్ మైన్‌లో మట్టి వెలికితీత పనులు నిర్వహిస్తున్న సోదా కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులకు పూర్తిస్థాయిలో 20 శాతం బోనస్ చెల్లించాలని, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని, కార్మికులపై వేధింపులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష బుధవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... గత రెండు నెలలుగా బోనస్ చెల్లించాలని సోదా యాజమాన్యాన్ని కోరుతున్నప్పటికీ చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మంగళవారం అతి తక్కువ మొత్తంలో బోనస్‌ను వారి ఖాతాల్లో జమ చేయడం తీవ్ర అసంతృప్తికి కారణమైందన్నారు. దీనికి నిరసనగా రెండో షిఫ్ట్ నుంచి కార్మికులు ఆందోళనకు దిగారని, బుధవారం కూడా నిరసన కొనసాగించారని తెలిపారు. కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన పూర్తి బోనస్ చెల్లించకుండా యాజమాన్యం జాప్యం చేయడం తగదన్నారు. పూర్తిస్థాయి 20 శాతం బోనస్ చెల్లించే వరకు కార్మికులు ఆందోళన విరమించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ సమస్యపై సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి సోదా కంపెనీ యాజమాన్యంతో చర్చించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో నిరసనను మరింత ఉధృతం చేసి నిరవధిక ఆందోళనకు దిగుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ విభాగం కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి జి.వీరస్వామి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు జెట్టి మోహన్, ఐఎఫ్‌టీయూ రీజియన్ కార్యదర్శి ఎన్.సంజీవ్, సీఐటీయూ నాయకుడు నాగయ్య, జీఎంఎస్ నాయకుడు రఘు, టీబీజీకేఎస్ నాయకుడు ఫైమద్, డీడబ్ల్యూఎస్ నాయకుడు బాబి, హెచ్ఎంఎస్ నాయకుడు జలీల్, టీఎన్‌టీయూసీ నాయకుడు కోటి, సీకేహెచ్‌పీఎస్ నాయకుడు తోకల రామచందర్ పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

- నల్గొండలో జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) : అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుంచి 18 వరకు నల్గొండలో నిర్వహించనున్న జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం నుంచి సెంటర్ వరకు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో విన్నూత్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలకు నల్గొండలో జరిగే నాలుగు రోజుల జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు, 10 వేల మంది రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు చేపట్టనున్నట్లు వెల్లడించారు. బ్రిటిష్ పలసవాదానికి వ్యతిరేకంగా ఏర్పడిన ఏఐకేఎస్ రైతుల గిట్టుబాటు ధరల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తుచేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులను భూమి నుంచి వేరు కాకుండా కాపాడేందుకు భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాలపై జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాల అమలు ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు రైతులను ఉద్యమాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. రైతులతో పాటు వ్యవసాయ రంగ సంక్షేమాన్ని కోరుకునే ప్రజలంతా నవంబర్ 15న నల్గొండకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, సీఐటీయూ జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, వీర్ల రమేష్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కున్సోత్ షణ్ముఖ, రైతు సంఘం మండల నాయకులు నల్లగొపు పుల్లయ్య, బచ్చలకూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి ఆజాద్ సేవలు చిరస్మరణీయం

- డీసీసీ జిల్లా కార్యదర్శి గౌస్ మొయినుద్దీన్

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్) : స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను కొత్తగూడెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ జిల్లా కార్యదర్శి గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా సుమారు 11 సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించి విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్య అందించాలనే లక్ష్యంతో కృషి చేశారని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన మహనీయుడని కొనియాడారు. ఆజాద్ ఆశయాలు, విద్యారంగానికి ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, జిల్లా మైనార్టీ నాయకులు ఎండీ గౌస్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఆరిఫ్ ఖాన్, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ కలీం పాషా, మైనార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ కమర్, ఎస్.కె. చాంద్ పాషా, హుస్సేన్ బి, దుర్గారాశి సమ్మయ్య, టైలర్ నరసయ్య, ఏలేటి వెంకటేశ్వర్లు, సీతారాములు, సుమన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నకిలీ విలేకరుల పట్ల అప్రమత్తంగా ఉండండి!

- వైరాలో ఎలాంటి ప్రెస్ క్లబ్ లేదు.. మీడియా పేరుతో మోసాలకు పాల్పడితే సహించేది లేదు

- ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయడంపై జర్నలిస్టుల ఆగ్రహం

- అక్రమ బెదిరింపులు, వసూళ్లకు పాల్పడే వారిపై పోలీసులకు ఫిర్యాదు



వైరా, నవంబర్ 11(భద్రాద్రి న్యూస్) :
మీడియా పేరుతో, ప్రెస్ క్లబ్ పేరుతో ప్రజలను, అధికారులను, ప్రజాప్రతినిధులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని వైరా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హెచ్చరించారు. వైరాకు సంబంధం లేని కొందరు వ్యక్తులు వైరా ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయడంపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వైరాలో మీడియా ప్రతినిధులు సమావేశమై ప్రకటన విడుదల చేశారు.
సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరాలో ప్రత్యేకంగా ఎలాంటి ప్రెస్ క్లబ్ లేదని, జర్నలిస్టులందరూ ఐక్యతతో ఒకే కుటుంబంగా కలిసి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. వైరా మీడియాతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు.వైరా ప్రాంతంలో సుమారు 40 మందికి పైగా జర్నలిస్టులు వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని తెలిపారు. అలాంటి జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీసే విధంగా అర్హత, సంబంధం లేని వ్యక్తులు క్లబ్బుల పేరుతో తెరపైకి రావడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ పేరుతో ఎవరైనా ప్రజలను, అధికారులను, ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తే వెంటనే స్థానిక జర్నలిస్టులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

పోలీసులకు జర్నలిస్టుల ఫిర్యాదు

వివిధ ప్రాంతాల నుంచి వచ్చి విలేకరులమంటూ కొందరు వ్యక్తులు అక్రమ బెదిరింపులకు, వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై సమావేశంలో చర్చించారు. వైరాతో సంబంధం లేని వ్యక్తులు వైరా ప్రెస్ క్లబ్ పేరుతో ప్రకటనలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీడియా పేరుతో ఎవరైనా అధికారుల వద్దకు, ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి బెదిరింపులకు పాల్పడినా, అక్రమ వసూళ్లకు ప్రయత్నించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
వైరాలో ఉన్నది ఒకటే జర్నలిస్ట్ కుటుంబమని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యతతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిజమైన జర్నలిస్టులకు, మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు మధ్య ప్రజలు తేడాను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మెడ ప్రసాద్, సూతకాని ప్రేమ్ చందు, తాండ్ర రమేష్, పులి క్రిష్ణార్జున రావు, ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, మేడ సంపత్, కొత్త వెంకటేశ్వరరావు, నల్లమోతు శ్రీనివాసరావు, మేరుగు కృష్ణ, ఆది శ్రీకాంత్, అతావుల్లా, మహేష్, రఫీ, శేషగిరి, ఈటీవీ నరసింహారావు, గద్వాల్ రవీందర్, సుత్తకాని శ్రీకాంత్, వీరారెడ్డి, అక్కిశెట్టి రవితేజ, లక్ష్మణాచారి, చెర్రీ, భుక్య శ్రీనివాసరావు, ధర్మపురి రవితేజ, పటిబండ్ల మహేష్, ఆదుని ప్రేమ్, ఇజ్జుగాని మురళి, దినేష్, నాగరాజు, చింతల వసంతరావు, పగడాల వెంకటకృష్ణ, సాయికృష్ణ, హరి, వెంకట్, నాగేశ్వరావు, గొల్లమందల బాబు, రిజ్వాన్, రేచర్ల నాగరాజు, కాకాటి వినోద్, మోదుగు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం!

- .ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని అధికారులకు ఆదేశం

- జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా, నవంబర్ 11, (భద్రాద్రి న్యూస్) : జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.బుధవారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వైరాలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.జర్నలిస్టుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వెంటనే తహసీల్దార్ సురేష్‌ను పిలిపించి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని వెంటనే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి జర్నలిస్టుల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వైరాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు జీవో నిబంధనల ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలు చేపట్టుకునేందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి స్థల పరిశీలన చేపట్టి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.జర్నలిస్టులు ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమాజానికి సేవ చేస్తున్నారని, అలాంటి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణారావు, మెడ ప్రసాద్, సూతకాని ప్రేమ్ చందు, తాండ్ర రమేష్, పులి క్రిష్ణార్జున రావు, ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, మేడ సంపత్, కొత్త వెంకటేశ్వరరావు, నల్లమోతు శ్రీనివాసరావు, మేరుగు కృష్ణ, ఆది శ్రీకాంత్, అతావుల్లా, మహేష్, రఫీ, శేషగిరి, టీవీ నరసింహారావు, గద్వాల్ రవీందర్, సుతకాని శ్రీకాంత్, వీరారెడ్డి, అక్కిశెట్టి రవితేజ, లక్ష్మణాచారి, చెర్రీ, భుక్య శ్రీనివాసరావు, ధర్మపురి రవితేజ, పటిబండ్ల మహేష్, ఆదుని ప్రేమ్, ఇజ్జుగాని మురళి, దినేష్, నాగరాజు, చింతల వసంతరావు, పగడాల వెంకటకృష్ణ, సాయికృష్ణ, హరి, వెంకట్, నాగేశ్వరావు, గొల్లమందల బాబు, రిజ్వాన్, రేచర్ల నాగరాజు, కాకాటి వినోద్, మోదుగు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యంతరాలను పరిష్కరించే వరకు భూసేకరణ సర్వేను నిలిపివేయాలి!

- సీతారామ ప్రాజెక్టు కాలువ అలైన్‌మెంట్‌ను పునఃసమీక్షించాలి

- మాజీ ఎమ్మెల్యే డా.బి.చంద్రావతి.

కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి చేపట్టిన పంటి భూ సర్వేకు సంబంధించి రఘునాథపాలెం, కామేపల్లి మండలాల పరిధిలోని బాధిత గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న అనేక రకాల భూసేకరణ సమస్యలపై కామేపల్లి మండలం నుండి అనేక గ్రామాలు పండితాపురం. గోవిందాల, బండిపాడు. రాయిగూడెం. నెమలిపురి. పాన్నెకల్. బర్లగూడెం. జాసుపల్లి. ముచ్చర్ల. గ్రామాల రైతులతో పాటు అనేకమంది రైతులు తమ సమస్యలను పరిష్కరించే మార్గం దిశగా రైతులు తరలిపచ్చి రైతు ఐక్యవేదిక నాయకులు, బాధిత రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే డా.బి. చంద్రావతి బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా.చంద్రావతి మాట్లాడుతూ, ప్రస్తుత కాలువ అలైన్‌మెంట్ కారణంగా సాగుభూములు కోల్పోతామనే ఆందోళన రైతుల్లో నెలకొందని తెలిపారు.రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా భూసేకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం సరికాదని పేర్కొన్నారు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి, కాలువ అలైన్‌మెంట్‌పై పునఃసమీక్ష జరిపే వరకు భూసేకరణకు సంబంధించిన సర్వే ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు రైతుల జీవనోపాధి, సాగుభూముల పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు బాధిత రైతులతో సమావేశం నిర్వహించి, సాగుభూములకు నష్టం తగ్గించే ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్లను పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ సర్పంచ్ తేజావత్ శంకర్, గుత్తా వెంకటేశ్వర్లు బిజేపీ మండల అధ్యక్షుడు , వల్లభనేని పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వరరావు, మందడపు శంకర్ బిఆర్ ఎస్ నాయకులు , వెంకట్ రెడ్డి, చల్లగొండ వెంకటేశ్వర్లు, హరీ ప్రసాద్,కొనకంచి రవి,ధర్మేందర్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు లకావత్ బిచ్చు నాయక్.సురేష్, చెన్ను లింగం, వెంకన్న.ఈరన్న ముత్యాల వెంకటేశ్వర్లు , రైతు ఐక్యవేదిక నాయకులు, బాధిత రైతులు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా అఖిల భారత కిసాన్ జాతీయ మహాసభల ప్రచార జాతా ప్రారంభం

- నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జాతీయ మహాసభలు

- 15 న రైతు బహిరంగ సభ కు రైతులు తరలిరావాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ





కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): అఖిల భారత కిసాన్ సభ 36 వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం.జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. నవంబర్ 15,16, 17, 18 తేదీలలో నల్లగొండ జిల్లాలో నిర్వహించనున్న జాతీయ మహాసభల ప్రచార జాతా బుధవారం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామం లో ఘనంగా ప్రారంభించారు. రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం అఖిల భారత కిసాన్ సభ జెండా ఊపి జాతా ప్రచార రథం ప్రారంభం చేశారు. అనేక గ్రామాల్లో ప్రచార సభలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ . మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్పొరేట్ వ్యవసాయం కు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల సాధన, కోసం చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు వ్యవసాయ కార్మికుల సంక్షేమం,రైతు కూలీల సమస్యలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభలు సందర్భంగా నవంబర్ 15 న జరిగే రైతు బహిరంగ సభ మహాసభలను విజయవంతం చేయడానికి రైతు సంఘశీ, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు, గుండా సత్యనారాయణ రెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీనివాసరావు, రాయల సత్యనారాయణ, సకినాల శ్రీనివాసరావు, అడపా ఉపేందర్, రామనధం,జారా గోపయ్యకిన్నెర రాంచద్రయ్య, ఉప్పతల వెంకన్న, మేడా నాగేశ్వరరావు, స్వరూప,రవి తదితరులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి -- ఎమ్మెల్యే



వైరా, నవంబర్ 11, (భద్రాద్రి న్యూస్) :
మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీలు, స్పోర్ట్స్ మీట్‌ను వైరా శాసనసభ్యులు గౌరవ శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. మొసలిమడుగు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, నాయకత్వ లక్షణాల పెంపునకు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకోవాలని, క్రీడల్లో సాధించిన విజయాలు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగేందుకు మార్గం సుగమం చేస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో వివిధ గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ తదితర క్రీడా విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల అధికారులు, ఆర్ సి ఓ రాంబాబు, ఎంఈఓ చావా శ్రీనివాసరావు ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, మరియు సర్పంచ్ వేల్పుల జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, ప్రాజ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ పుల్లయ్య, కోసూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచలో దారుణం: మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచారం... కేసు నమోదు

పాల్వంచ, నవంబర్ 11, (భద్రాద్రి న్యూస్) : ఉపాధి వెతుక్కుంటూ పట్టణానికి వలసవచ్చిన ఓ నిరుపేద యువతిపై ఆటో డ్రైవర్ అఘాయిత్యానికి పాల్పడిన ఘటన పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 19 ఏళ్ల యువతి బ్రతుకుదెరువు కోసం పాల్వంచకు వచ్చింది. ఈ క్రమంలో ఆమె కూలి పని కోసం స్థానిక ప్రాంతంలో వేచి చూస్తోంది. దీన్ని గమనించిన ఆటో డ్రైవర్ సరసింహారావు ఆమె దగ్గరికి వచ్చి, మంచి పని ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఆ మాటలను నమ్మిన యువతిని తన ఆటోలో ఎక్కించుకుని ఓ గుర్తుతెలియని రహస్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి (అత్యాచారానికి) పాల్పడ్డాడు. అనంతరం బాధితురాలను అక్కడే వదిలేసి పరారయ్యాడు. బాధితురాలు తేరుకుని జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. టౌన్ పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడు నరసింహారావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దశదినకర్మలకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

-- వారిద్దరి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్):- మండలంలోని పండితాపురం గ్రామంలో వింజం నాగేశ్వరరావు, బానిత్‌నగర్‌లో భూక్య రవి దశదినకర్మ కార్యక్రమాలకు కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకురి శివయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,గబ్రు నాయక్,బానోత్ రాందాస్,జర్పుల బద్రు,సర్పంచ్ బిను కిషన్,ఓబీసీ మండల అధ్యక్షుడు చల్ల మల్లయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రజెండా ఆశయాల కోసం జీవితాంతం పోరాడిన విప్లవ యోధుడు కామ్రేడ్ పగిడిపల్లి సర్వయ్య

కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్):- మండలం లోని కొత్త లింగాల గ్రామానికి చెందిన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు, నిబద్ధత కలిగిన విప్లవ యోధుడు, ప్రజా కళాకారుడు కామ్రేడ్ పగిడిపల్లి సర్వయ్య (72) సం మృతి చెందారు ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు. ఆయన మృతి పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కామ్రేడ్ సర్వయ్య భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ,పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి. రాకేష్ విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులైన కామ్రేడ్ సర్వయ్య దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా తన జీవితాన్ని విప్లవోద్యమానికి అంకితం చేశారని తెలిపారు.అడవి ఆధారిత ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ పాలకవర్గాల అణచివేతలు, అరెస్టులు,జైలు నిర్బంధాలు, పోలీసు వేధింపులను ఎదుర్కొన్నప్పటికీ తన విప్లవ పంథాను వీడలేదని గుర్తుచేశారు.పాటను ప్రజా పోరాట ఆయుధంగా మలిచిన కళాకారుడు! కామ్రేడ్ సర్వయ్య ఒక గొప్ప విప్లవ ప్రజా కళాకారుడని, తన గళంతో పందలాది విప్లవ గీతాలు, ప్రజా పాటలు ఆలపిస్తూ కార్మికులు, కర్షకులు, పేదలు, అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని రగిలించారని పేర్కొన్నారు. ప్రజల బాధలను, పోరాటాలను తన పాటల్లో ప్రతిబింబిస్తూ కళను ప్రజా విముక్తి ఉద్యమానికి సాధనంగా మలిచారని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమంలో పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజల విముక్తి, సామాజిక మార్పు, సమానత్వం కోసం నిరంతరం పనిచేసిన ఆయన జీవితం నేటి యువతకు, విప్లవకారులకు ఆదర్శమని అన్నారు.





కామ్రేడ్ సర్వయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన సాగించిన పోరాటాలు, ఆలపించిన విప్లవ గీతాలు,నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాలు ప్రజా ఉద్యమాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ దోపిడీ, పీడన, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్వయ్యకు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. కామ్రేడ్ పగిడిపల్లి సర్వయ్య అమర్ రహే! విప్లవ వీరునికి ఎర్రజెండా నీడలో విప్లవ జోహార్లు! నివాళులర్పించిన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు,వడ్డే వెంకటేశ్వర్లు వీర య్య రాజేష్ రాజు దాసు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లిలో కొత్త పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కామేపల్లి, నవంబర్ 11 (భద్రాద్రి న్యూస్): కామేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఉదయం 10.30 గంటలకు కొత్త పింఛన్లు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఇల్లందు ఎమ్మెల్యే, శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం రామకృష్ణాపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు కోరారు.